## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠకులకు అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు, మండల, నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 79 ఎడిటర్ :పెనుగొండ సతీష్ బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ళ వరకు

# నీటి తరలింపు



- 80 టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 28 : తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించేందుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు

2 లో

### మావోయిస్టులకు

# భారీ దెబ్బ

- పలువురు అగ్రనేతల లొంగుబాటు
- డిజిపి శివధర్ ఎదుట లొంగిపోయిన నేతలు
- పుల్లూరి ప్రసాద్ రావు, బండి ప్రకాశ్‌లు లొంగుబాటు
- లొంగిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న డిజిపి



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 28 : మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు

2 లో

# హరీష్ రావుకు పితృవియోగం

- తండ్రి సత్యానారాయణ కన్నుమూత
- బావకు నివాళి అర్పించి... అక్కను ఓదార్చిన కేసీఆర్
- కెటిఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- మంత్రులు పొన్నం తదితరుల నివాళి
- సంతాపం తెలిపిన సిఎం రేవంత్, వైఎస్ జగన్

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్ 28 : సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై బీఆర్ఎస్



అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్ నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

2 లో

# విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

- గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

(ఆకాంక్ష న్యూస్)

ఖమ్మం, అక్టోబర్ 28 :రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి



విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.

2 లో

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

- టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మాదే
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి





(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 28 : ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్

2 లో

### కేసులు నిజమైతే

# హైదరాబాద్ వీడుతా

- లేదంటే కెటిఆర్, హరీష్ రావు వీడుతారా
- జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 28 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

2 లో

### సొంత జిల్లాకు

# అన్యాయం చేస్తున్న రేవంత్

- పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం
- జిల్లా ప్రజలు రేంవత్‌ను క్షమించరు
- ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు
- జాగృతి జనంబాటలో కవిత డిమాండ్

(ఆకాంక్ష న్యూస్)



మహబూబ్‌నగర్, అక్టోబర్ 28 : సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్ ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని

2 లో





# జూబ్లీహిల్స్‌లో ఆ రెండు పార్టీలను బొందపెట్టండి

- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లతో ఒరింగేదేమీ లేదు
- అభివృద్ధి కావాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలి
- ప్రచారంలో ఎంపి ఈటెల రాజేందర్ పిలుపు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 28 : జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్‌లో రిచెస్ట్ ప్లేస్ కానీ ఈ నియోజకవర్గంలోని బస్తీల ప్రజల బాధలు మాత్రం వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ఆ



రెండు పార్టీలను బొందపెడితేనే చలనం వస్తుందని ప్రజలకు సూచించారు. పెన్షన్లు రావాలన్నా, డబుల్ బెడ్

2 లో

# 1.27 ఎకరాల పార్క్ స్థలానికి విముక్తి

## కబ్జా చెరనుంచి విడిపించిన హైడ్రా

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 28 : అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా... ఆ దిశగా దూసుకుపోతోంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణలు తొలగిం చింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసు కున్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్క్ కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొం టూ బోర్డులు ఏర్పాటు చేసింది. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయిం చారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లేఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ప్లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

# జూబ్లీహిల్స్‌లో ఆ రెండు పార్టీలను బొందపెట్టండి

మొదటిపేజీ తరువాయి

రూం ఇళ్లు రావాలన్నా, మురికి కాలువలు కట్టాలన్నా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే వారి మెడలు వంచి బీజేపీ కొట్లాడుతుందని ఎంపీ ఈటల స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి ఓటు వేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దీపక్ రెడ్డి ఇప్పటికే ఇక్కడ పోటీ చేసి ఉన్నారని గుర్తు చేశారు. ఆ క్రమంలో ఆయన అందరికి సుపరిచితుడన్నారు. తాను మూడవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నానన్నారు. అయితే పేరుకే జూబ్లీహిల్స్.. పారే మురికి కాలువలు, కంపు వాసనలు, గతుకుల రోడ్లు ఏ పేదవాడిని కదిలించినా మమ్మల్ని పట్టించుకునే వారే లేరని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. భర్త చనిపోయి ఐదేళ్లు అయినా.. 65 ఏళ్ళు దాటినా తమకు పెన్షన్ రావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ ఇస్తామంటూ మోసం చేసిందని.. ఇవన్నీ ఇస్తారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ పార్టీ సైతం తమను మోసం చేసిందని ప్రజలు మండిపడుతున్నారని చెప్పారు. పెన్షన్లు లేవు, ఇళ్లు లేవు, మురికి కాల్వలు సరిగా లేవు, తాగే నీరు సైతం సరిగ్గా రావడం లేదని బస్తీల ప్రజలు చెబుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టామని.. కాంగ్రెస్ పార్టీకి సైతం అదే గతి పడుతుందని వారు అంటున్నారని చెప్పారు. 40 ఏళ్ల క్రితం ఎలా ఉందో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అలాగే ఉందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మంత్రుల మధ్య సమన్వయం లేదని చెప్పారు. మంత్రులకు డబ్బులు సంపాదించుకోవడానికి, దోచుకోవడానికే సమయం సరిపోతుంది తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సమస్యలపై అసెంబ్లీ వేదికగా కొట్లాడుతున్నది బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. ఆ క్రమంలో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. తమ పార్టీ కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, లీడర్లు ఇలా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు.

# సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్- ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

మొదటిపేజీ తరువాయి



స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్‌కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు భారీ దెబ్బ

మొదటిపేజీ తరువాయి

427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ట్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకాపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.



# విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

# హరీష్ రావుకు పితృవియోగం

మొదటిపేజీ తరువాయి

సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళు లర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెళిశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు



మొదటిపేజీ తరువాయి

వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.

# శృంగేరీ పీఠాధిపతిని కలుసుకున్న సిఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

స్వామిని దర్శించుకున్నారు. ఆయనతో వేములవాడ ఆలయ పునరుద్దరణ పనులపై చర్చించారు. సంప్రదాయ దుస్తుల్లో వెళ్లి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే సిఎంకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు.

# 36వ సారి రక్తదానం చేసిన ముస్తఫా



గోదావరిఖని, అక్టోబర్ 28,(ఆకాంక్ష): సింగరేణి ఏరియా హాస్పటల్‌లో మంగళవారం ఓ పెషేంట్ కు అత్యవసరంగా ఏబి పాజిటివ్ రక్తం అవసరం ఉన్న సందర్భంలో, రామగుండం కార్పొరేషన్ 44వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎండీ.ముస్తఫా ముందుకు వచ్చి మంగళవారం రక్తదానం చేశారు.ఇది ముస్తఫా 36వ రక్తదానం, సేవా భావానికి నిదర్శనం.అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడే ఈ మహత్తర సేవకు పలువురు ముస్తఫా ను అభినందించారు.మానవత్వం మరిచిపోని ముస్తఫా సేవా మనసు యువతకు ప్రేరణగా నిలుస్తుందని పలువురు ప్రశంసించారు.

# అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి

## - విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి, అక్టోబర్-28(ఆకాంక్ష) : అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ , విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సి.ఆర్.పి సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## - మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, అక్టోబర్-28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాకు కేటాయించబడిన వరంగల్ సీనియర్ సి ఆర్ పి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మండల, గ్రామ సమాఖ్యలకు అందించే ప్రత్యేక శిక్షణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ-సెర్ప్ సి.ఇ. ఓ. ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా లో వరంగల్ మహా సమాఖ్య ఆధ్వర్యంలో సీనియర్ 8 మంది సి. ఆర్. పి ల చే 13 మండలాల్లో 15 మండల సమాఖ్యలకు, 12 గ్రామ సమాఖ్య లకు ప్రత్యేక శిక్షణలు అవగాహన కార్యక్రమాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, మండల, గ్రామ సమాఖ్య లను బలోపేతం చేయడానికి సీనియర్ సి. ఆర్. పి. ల ద్వారా ఆయా మండలాలలో సంస్థాగత నిర్మాణం,ఆదర్శవంతమైన సంస్థలు గా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయా మండలాల సెర్ప్ సిబ్బంది పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందివాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో డిఆర్డిఓ కాళిందని , అదనపు డిఆర్డిఓ బి రవీందర్ ,డి. పి. యం . కే. రవి, జిల్లా సమాఖ్య ఓబీలు, తదితరులు హాజరైనారు.

# మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై షీ టీం అవగాహన సదస్సు



పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 28 (ఆకాంక్ష): రామగుండం సీపీ ఆదేశాల మేరకు మంగళవారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ పరిధిలో షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, ఆన్లైన్ మోసాల నివారణ, యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఇంచార్జి, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ పురుషోత్తం మాట్లాడుతూ... మహిళల భద్రత అందరి బాధ్యత అని, ఎవరైనా మహిళలను వేధించినా, చెడు మాటలు మాట్లాడినా వెంటనే తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వేధింపుల నుండి ఎలా బయటపడాలో, ఎలాంటి ధైర్యంతో వ్యవహరించాలో వివరిస్తూ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ... మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్లు, ప్రధాన చౌరస్తాలు, కాలేజీ ప్రాంగణాల్లో షీ టీమ్ పహారా నిర్వహిస్తుందని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైన మహిళలు, విద్యార్థినులు భయపడకుండా వెంటనే 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. అలాగే ఇటీవల ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ పేరుతో జరుగుతున్న సైబర్ నేరాల గురించి హెచ్చరిస్తూ, ఇలాంటి మోసాలకు గురైన వారు వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. మహిళలకు ఏదైనా ప్రమాదం లేదా బెదిరింపులు ఎదురైతే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు. సోషల్ మీడియా దుర్వినియోగం వలన జరిగే ఘటనలపై తల్లిదండ్రులు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐలు రవళి, రాజమణి, షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలతలు పాల్గొన్నారు.

# రామగుండం క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు

## - కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రికి తరలించిన లయన్స్ క్లబ్..



గోదావరిఖని. అక్టోబర్ 28(ఆకాంక్ష) : రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారికి మంగళవారం షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహిస్తారు. అనంతరం తిరిగి గోదావరిఖనికి తీసుకువస్తారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎల్లప్ప, ఉపాధ్యక్షులు పోకల ఆంజనేయులు, సెక్రటరీ ముడతనపల్లి సారయ్య, ట్రెజరర్ రాజేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోన్ చైర్మన్ కజాంపురం రాజేందర్ హాజరై మాట్లాడుతూ... గత ఐదు దశాబ్దాలుగా పారిశ్రామిక ప్రాంతంలోని పేదలకు రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్సలు నిర్వహిస్తున్నామని, నిరుపేద కుటుంబాల మహిళలు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని కోరారు. అలాగే వారంలో రెండు రోజులు లయన్స్ భవన్లో ఉచిత కంటి పరీక్షలతో పాటు షుగర్ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నామని, అంతేకాకుండా పరిశ్రమంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నామని, సామాజిక సేవలో జిల్లాలోని రామగుండం లయన్స్ క్లబ్ పనిచేస్తుందని ఈ ప్రాంత పేద ప్రజలు ఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని రాజేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రేకుర్తి ఆసుపత్రి వైద్యులతో పాటు సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు బంక రామస్వామి, తిలక్ చక్రవర్తి, ఆకుతోట రంగమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం

## - 15 మందికి తీవ్ర గాయాలు- టాటా ఏస్,కారు ఢీ, గాయపడిన వారిని వేములవాడ ఆసుపత్రికి తరలింపు

చందుర్తి, అక్టోబర్ 28 (ఆకాంక్ష): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం మాల్యాల%-%కట్టలింగంపేట మధ్య జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రాత్రి 1:10 గంటల సమయంలో స్వర్ణగిరి నుంచి యాత్ర ముగించుకుని రుద్రంగికి తిరుగు ప్రయాణంలో ఉన్న గ్రామస్తులు ప్రయాణిస్తున్న టాటా ఏస్ వాహనం ఒక కారుతో ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగింది.ప్రమాదంలో డ్రైవర్‌తో సహా 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడినవారిలో డ్రైవర్ రాజు (30) కాలు విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. లచ్చినర్సవ్వ (58) ముఖం పగిలి తీవ్రమైన రక్తస్రావంతో తల్లడిల్లింది. లక్ష్మి (40), బి.ప్రవీణ్ (27), ఎం.దేవాలక్ష్మి (45), బి.రత్నమ్మ (40)తో పాటు మరికొందరు ప్రయాణికులు కూడా గాయపడ్డారు. క్షతగాత్రులంతా రుద్రంగి గ్రామానికి చెందినవారుగా గుర్తించారు.సమాచారం అందుకున్న వెంటనే చందుర్తి, రుద్రంగి ప్రాంతాల నుంచి 108 అంబులెన్సులు వేగంగా సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. అంబులెన్స్ పైలట్లు తోట నరేందర్, చాణక్య, ఈఎంటీ గణేష్ నాయక్ సహాయక చర్యల్లో చురుకుగా వ్యవహరించి, గాయపడిన వారందరికీ ప్రథమ చికిత్స అందించారు. అనంతరం వారిని మెరుగైన వైద్యం కోసం వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.రాత్రి సమయంలో మబ్బులు కమ్ముకోవడంతో దృష్టి ఆవరించి ఉండటమే ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.

# మంథనిలో వృద్ధురాలు ఆత్మహత్య

మంథని. అక్టోబర్ 28(ఆకాంక్ష) : మంథని పట్టణంలో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న వృద్ధురాలు సిరిపురం వీరలక్ష్మి (83). మంథని పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంథనికి చెందిన సిరిపురం వీరశంకర్ నారాయణ తల్లి సిరిపురం వీరలక్ష్మి గత పది సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతుంది.కరీంనగర్, హైదరాబాద్ ఆస్పత్రులలో చికిత్స చేపించిన కూడా తగ్గనందున మరియు నడవలేని స్థితిలో ఉండడం వల్ల జీవితంపై విరక్తి చెంది ఈరోజు తెల్లవారుజాము సుమారు 4 గంటల సమయంలో వారి ఇంట్లో తలుపులు దర్వాజాలకు ఉపయోగించే రంగులను కడుగుటకు గాను ఇంట్లో తెచ్చి పెట్టిన పెట్రోల్ తో తన ఒంటిపై పోసుకొని ఆత్మహత్య చేసుకున్నదని ఆమె మరణం పై కుటుంబ సభ్యులకు ఎవరిపై ఏలాంటి అనుమానం లేదని తన కుమారుడు వీర శంకర్ నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్ఐ తెలియజేశారు.



# జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎంపిడిఓలు

పెద్దపల్లి,అక్టోబర్-28(ఆకాంక్ష) : గ్రూప్ -1 నియామకాలలో భాగంగా పెద్దపల్లి జిల్లాకు కేటాయించిన 3 ముగ్గురు ఎంపిడిఓలు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను మర్యాద పూర్వకంగా కలిశారు.గ్రూప్ 1 ఫలితాలలో 509 ర్యాంకు సాధించిన కరీంనగర్ కు చెందిన కంకణాకల శ్రీజా రెడ్డి, 609 ర్యాంకు సాధించిన జగిత్యాలకు చెందిన వేముల సుమ లత, 446 ర్యాంకు సాధించిన కరీంనగర్ జిల్లాకు చెందిన సాదినేని ప్రియాంక లను పెద్దపెల్లి జిల్లా కేడర్ కు కేటాయించడం జరిగింది. కంకణాల శ్రీజ రెడ్డి ను మంథని ఎంపీడీవో గా, వేముల సుమ లతను అంతర్గాం ఎంపీడీవో గా, సాదినేని ప్రియాంక ను కమాన్ పూర్ ఎంపిడిఓ గా కలెక్టర్ కేటాయించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగ్సాన్పల్లిలో నీటి కోసం ప్రజల హాహాకారం





మెదక్, అక్టోబర్ 28(ఆకాంక్ష) : పాపన్నపేట మండలంలోని నాగ్సాన్పల్లి గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. సుమారు రెండు నెలల క్రితం పాడైన ప్రభుత్వ సింగిల్ బోర్ ఇప్పటికీ మరమ్మత్తులు కానందున కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు బిందెలతో తిరుగుతున్న ప్రజలు విసుగుతో ఉన్నారు.గ్రామస్తులు పలుమార్లు పై అధికారులకు విజ్ఞప్తులు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రభుత్వమే ఏర్పాటు చేసిన బోర్ పాడై రెండు నెలలు అవుతోంది. అధికారులు చూసే ప్రయత్నం చేయడం లేదు. నీళ్లు లేక ఇళ్లలో వంట చేయడానికే ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాలనీవాసులు వాపోయారు.ఇకనైనా అధికార యంత్రాంగం చొరవ చూపించి సింగిల్ ఫేస్ మోటర్‌ను మరమ్మతు చేయించి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# కంది సుజాతకు అభినయ ఆత్మీయ సన్మానం..!

గోదావరిఖని,అక్టోబర్ 28,(ఆకాంక్ష): గోదావరిఖనిలోని ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యురాలు కంది సుజాత, సామాజిక సేవలో చేస్తున్న కృషిని గుర్తించిన గోదావరిఖని లోని అభినయ కల్చరల్ ఆర్ట్స్ సంస్థ, ఈనెల 26న నిర్వహించిన "42వ కాళోత్సవాలు- 2025" వేడుకల్లో "ఆత్మీయ సన్మానం" అవార్డుతో సుజాతను మంగళవారం సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.





# నాణ్యమైన పంట పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలి

## - 2 రోజుల పాటు జిల్లాలో పంట కోతలు చేయవద్దు
## - 48 గంటలో రైతులకు ధాన్యం డబ్బులు జమ...
## - కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలి..
## - అధికారుల సమీక్ష సమావేశంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, అక్టోబర్-28(ఆకాంక్ష) : నాణ్యమైన పంటను పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డి. వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ప్రాంతంలో ఎప్పుడు వరి కోతల జరుగుతాయో షెడ్యూల్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. తుఫాన్ నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ఎక్కడా కూడా వరి కోతలు చేయవద్దని రైతులకు సూచించాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులకు ట్యాగ్ చేసుకోవాలని అన్నారు. 100 శాతం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి అందుబాటులో పెట్టాలని, హమాలీల కొరతా రాకుండా చూసుకోవాలని అన్నారు.రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా కొనుగోలు చేసిన ధాన్యం సంబంధిత ట్రక్ షీట్స్ ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలని అన్నారు. ధాన్యం తేమ శాతం రాగానే 24 గంటలలో మిల్లులకు తరలించాలని, 48 గంటలో రైతులకు డబ్బులు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు.నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు తరలించాలని, జిల్లాలో ఎక్కడ రైస్ మిల్లు వద్ద కటింగ్స్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెద్దపెల్లి జిల్లాకు చెందిన ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత మాత్రమే రైస్ మిల్లుల వద్ద ఇతర జిల్లాల ధాన్యం కేటాయింపు జరగాలని అన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 2 సిసిఐ కేంద్రాలను ఓపెన్ చేయడం జరిగిందని అన్నారు. పత్తి రైతులు తేమ శాతం రాగానే కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసి మద్దతు ధరకు పత్తి పంట విక్రయించాలని తెలిపారు. కపాస్ కిసాన్ యాప్ పై పత్తి రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లాలో ఓదెల, శ్రీరాంపూర్ మండలాలో 596 ఎకరాల పరిధిలో మొక్కజోన్న పంట సాగు అవుతుందని, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశామని, 14 శాతం తేమ రాగానే మొక్కజోన్న పంట మద్దతు ధర కొనుగోలు చేయాలని అన్నారు.నవంబర్ 7 లోపు కౌలు రైతులు, భూ సేకరణ చేసిన రైతులు పంట విక్రయం కోసం అవసరమైన సర్టిఫికెట్ లను వ్యవసాయ విస్తరణ అధికారులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 7 తర్వాత ఎటువంటి సర్టిఫికెట్ జారీ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం భూమి రికార్డుల్లో నిర్లక్ష్యం - రెవెన్యూ శాఖపై విమర్శలు

## - రైతు భరోసా, పంటరుణం అడ్డుకుంటున్న ఆన్‌లైన్ లోపాలు
## - పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ గుండెటి ఐలయ్య యాదవ్




ఓదెల.అక్టోబర్ 28(ఆకాంక్ష) : గత ప్రభుత్వం భూ రికార్డుల వ్యవహారంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండెటి ఐలయ్య యాదవ్ మండిపడ్డారు. ఓదెల మండల కార్యాలయంలో సోమవారం తహశిల్దార్ ధీరాజ్ కుమార్‌కు రైతుల తరఫున వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి వివరాల ఆన్లైన్ నమోదు సమయంలో చోటు చేసుకున్న అనేక లోపాల వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోజూ రైతులు తహశిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ చెప్పులకే గీతలు పడే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు.ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో సవరణలకు అవకాశం లేకపోవడం వల్ల తప్పుగా నమోదు అయిన వివరాలు సరిచేయడం కష్టంగా మారిందన్నారు. పైగా, తప్పుగా నమోదు అయిన వారి సంతకాలు తీసుకురమ్మన్న రెవెన్యూ అధికారుల ఆదేశాలు రైతులకు మరింత భారమని తెలిపారు. ఫలితంగా నకిలీ పట్టాదారులు పుట్టి అసలైన యజమానులతో వాగ్వాదాలు, వివాదాలు చోటు చేసుకుంటున్నాయని, ఈ అంశాలు తరచూ మీడియా ద్వారా వెలుగులోకి వస్తున్నాయని వివరించారు.భూములు కోల్పోయిన బాధిత రైతులు రైతు భరోసా, పంట రుణాలు, పంట అమ్మకాల వంటి హక్కుల నుండి వంచితులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ పట్టాలకు స్వస్తి చెబుతూ బాధిత రైతులకు న్యాయం చేయాలని, నకిలీ పేర్లు రద్దు చేసి అసలైన యజమానుల హక్కులు పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భూముల రికార్డుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం తక్షణం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గుండెటి ఐలయ్య యాదవ్ సూచించారు. రైతుల హక్కుల పరిరక్షణలో రెవెన్యూ అధికారులు కర్తవ్యనిష్ఠతో వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామని శ్రీనివాస్, తూడి మధునయ్య, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ పై అవగాహన సదస్సు..

మంథని. అక్టోబర్ 28(ఆకాంక్ష) : మహిళలకు క్యాన్సర్ పై మంథని పట్టణంలో మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్యాన్సరు రాకుండా ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించారు. వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ లక్ష్మీవాని, చందుపట్ల రజిత పాల్గొని క్యాన్సర్ పై పలు సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సి ఓ లావణ్య, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఐతు సితార, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు, ఆర్పీలు మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# కడుపునొప్పి అంటూ వచ్చి మొబైల్ ఫోన్ చోరీ..!

## - దొంగకు దేహశుద్ధి చేసి పోలీసుల చెంతకు పంపిన ఆస్పత్రి సిబ్బంది



గోదావరిఖని. అక్టోబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణంలో విచిత్రమైన ఘటన చోటుచేసుకుంది. కడుపునొప్పి అంటూ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వ్యక్తి మొబైల్ ఫోన్ చోరీకి పాల్పడటం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే... రామగుండం నగరానికి చెందిన వెంకటేష్ అనే వ్యక్తి సోమవారం అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో కడుపునొప్పి బాధతో ఆసుపత్రికి వచ్చాడు. వైద్య సిబ్బంది చికిత్స అందించిన అనంతరం కూడా ఆసుపత్రి పరిధిలో తిరుగుతూ గడిపాడు.ఇదే సమయంలో ఆసుపత్రిలో పేషెంట్ కేర్ విభాగంలో పనిచేస్తున్న రాజేష్ అనే సిబ్బంది రోగులకు డ్రెస్సింగ్ చేస్తున్నపుడు, పక్కనే ఉంచిన తన మొబైల్ ఫోన్ ను వెంకటేష్ దొంగలించినట్లు తెలుస్తోంది. తెల్లవారు జామున ఫోన్ కనిపించకపోవడంతో సిబ్బంది అనుమానించి ఆ వ్యక్తిని గమనించారు. ఉదయం 6.30 గంటల సమయంలో వెంకటేష్ ఆసుపత్రి సమీపంలోని కళ్ళు దుకాణం వద్ద మద్యం సేవిస్తుండగా సిబ్బంది అక్కడికి చేరుకొని అతడిని పట్టుకున్నారు. దొంగతనంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిబ్బంది అతనికి దేహశుద్ధి చేసి, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వెంటనే పోలీసులకు సమాచారం అందించి వెంకటేష్ ను వారికి అప్పగించారు.

# 100% ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ చేయాలి

## - మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మాణ జరగాలి...
## - నిరుపేద లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించాలి..
## - ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్...




పెద్దపల్లి, అక్టోబర్-28(ఆకాంక్ష) : జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు క్షేత్రస్థాయిలో 100% ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మార్కింగ్ పూర్తి చేసిన లబ్ధిదారులంతా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేలా చూడాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ స్థాయికి చేరుకునేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. లబ్దిదారులకు పెట్టుబడి సమస్య ఉంటే మహిళా సంఘాల ద్వారా రుణం ఇప్పించాలని, ఇండ్లు నిర్మించుకోవడంలో అలసత్వం వహిస్తే మంజూరు చేసిన ఇండ్లు రద్దు చేయాలని అన్నారు.జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, డి.ఆర్.డి.ఓ. కాళిందినీ, డి.పి.ఓ. వీర బుచ్చయ్య,ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో అవగాహన - పోలీసుల ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



గోదావరిఖని. అక్టోబర్28(ఆకాంక్ష) : గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అడ్డగుంటపల్లి కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు "ఓపెన్ హౌస్ %-% ఆత్మరక్షణ, మాదకద్రవ్యాలు, షీ టీమ్" పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రత్యక్షంగా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి ఎఫ్ఐఆర్ నమోదు విధానం, షీ టీమ్ పనితీరు, సైబర్ నేరాలు, రికార్డ్ షీట్స్ ప్రాముఖ్యత వంటి విభాగాలను స్వయంగా తిలకించారు. పోలీసులు ప్రతి అంశాన్ని స్పష్టంగా వివరిస్తూ విద్యార్థుల్లో భద్రత, చట్టపరమైన అవగాహన పెంపొందించారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ %-% "నేటి విద్యార్థులే రేపటి దేశ రక్షకులు. ప్రతి విద్యార్థి చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.ఆత్మరక్షణతో పాటు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ అవగాహన సదస్సులో కృష్ణవేణి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోలీస్ శాఖ కార్యకలాపాలను ఆసక్తిగా గమనించారు. పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ %-% "ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తాయని తెలిపారు.







# పొత్కపల్లి గ్రామంలో పోతరాజు విగ్రహం పునఃప్రతిష్ట చెయ్యాలి

ఓదెల.అక్టోబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద పోతరాజు విగ్రహం పునఃప్రతిష్ట చేయాలని గ్రామ భక్తులు, ప్రజలు కోరుతున్నారు. సుమారు ఎనిమిది నెలల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఈ విగ్రహం ఇప్పటివరకు పునరుద్ధరించబడకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలోని పోచమ్మ గుడికి కాంపౌండ్ లేకపోవడం వల్ల కుక్కలు, పందులు, ఇతర జంతువులు ఆలయ ప్రాంగణంలోకి చేరి అపరిశుభ్రత సృష్టిస్తున్నాయని భక్తులు తెలిపారు. ఈ విషయంపై గ్రామ పెద్దలు, కుల సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తక్షణం స్పందించి ఆలయ అభివృద్ధి,పునఃప్రతిష్ట కార్యక్రమాలపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.పోతరాజు విగ్రహం పునఃప్రతిష్ట ద్వారా గ్రామ సాంస్కృతిక విలువలు నిలబెట్టుకోవడం సాధ్యమని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు,అధికారులు ఈ సాంస్కృతిక స్థలానికి రక్షణ కల్పించి ఆలయ పునరుద్ధరణకు సహకరించాలని వారు కోరుతున్నారు.

# ఓదెల మండల బీజేపీ నాయకుల భేటీ

## - మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డితో చర్చలు



ఓదెల.అక్టోబర్28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం కరీంనగర్‌లో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుజ్జుల నివాసంలో కలిసి టిఫిన్ చేయగా, పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. అనంతరం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బలంగా ప్రచారం చేయాలని గుజ్జుల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, జిల్లా కార్యదర్శి గర్రెపల్లి నారాయణస్వామి, నాయకులు పల్లె సదానందం, జంగా చక్రధర్‌రెడ్డి, పర్స సమ్మయ్య, కంకణాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ అభ్యర్థి విజయానికి పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషి చేయాలని గుజ్జుల రామకృష్ణారెడ్డి ఆదేశించినట్లు నాయకులు తెలిపారు.

# కురిక్యాల జెడ్‌పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయురాలు సస్పెన్షన్

## - లైంగిక వేధింపుల ఘటనలో వాస్తవాలు దాచిన ఆరోపణలపై చర్య

రాజన్న సిరిసిల్ల. అక్టోబర్ 28(ఆకాంక్ష) : గంగాధర మండలం కురిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ. కమలను విధుల నుండి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల ఆ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ ఎం.డి. యాకూబ్ పాషా బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కలెక్టర్ పమేలా సత్పతి ముగ్గురు అధికారుల బృందంతో విచారణ జరిపించారు. విచారణ అనంతరం కమిటీ సమర్పించిన నివేదికలో ప్రధానోపాధ్యాయురాలు కమల ఘటనను ఉన్నతాధికారులకు తెలియజేయకుండా వాస్తవాలను దాచిపెట్టారని, సిబ్బందిని బెదిరించి నిజాలను దాచే ప్రయత్నం చేశారని తేలింది.విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా సంఘటనను నివేదించకపోవడం తీవ్ర తప్పిదమని విచారణ బృందం సూచించడంతో జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఉత్తర్వుల ప్రకారం కమల విధులనుండి సస్పెండ్ చేయబడి, ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్‌ను వదిలి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. ఇదివరకే లైంగిక వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆఫీస్ సబార్డినేట్ యాకూబ్ పాషా సస్పెండ్ అయిన విషయం తెలిసిందే.ఈ ఘటనతో విద్యా వర్గాల్లో కలకలం రేగింది. పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, మహిళా గౌరవ పరిరక్షణపై అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

# ఇండ్లపై పడిపోయిన కరెంట్ వైర్

## - పెను ప్రమాదం తప్పింది

ముస్తాబాద్, అక్టోబర్ 28 (ఆకాంక్ష): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో అకస్మాత్తుగా కరెంట్ వైర్ తెగిపడి ఇండ్లపై పడిపోవడంతో పెను ప్రమాదం తప్పిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కర్రోళ్ల రేణుక, మౌనికల ఇళ్లపై గుండా 11 కేవీ విద్యుత్ లైన్ ఉండగా, అది ఎప్పుడైనా ప్రమాదానికి దారితీస్తుందని బాధితులు గతంలోనే పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు విన్నవించుకున్నట్లు తెలిపారు.మంగళవారం సాయంత్రం సమయంలో అకస్మాత్తుగా 11 కేవీ లైన్ తెగి రేణుక, మౌనికల ఇళ్లపై పడిపోయింది. ఆ సమయంలో వారు ఇంట్లో టీవీ చూస్తుండగా బయటికి రాకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. బాధితులు మాట్లాడుతూ %-% "ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోలేదు. ఈ నిర్లక్ష్యంతో ఎప్పుడైనా ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 11 కేవీ లైన్లను ఇండ్లపై నుంచి తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

# ములుగు జిల్లా ఎస్పీ శబరీస్ ఇసుక అక్రమ రవాణా పై ప్రత్యేక దృష్టి

ములుగు టౌన్,అక్టోబర్ 28 (ఆకాంక్ష న్యూస్): ములుగు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా కట్టడి చేయాలని ఎస్పీ శబరిస్ అన్నారు . చెక్ పోస్ట్ దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని చెప్పారు ,బెట్టింగ్ యాప్ల సైబర్ నేరాల గురించి అఘాయిత్యాల గురించి కోర్టులో లో ఉన్న కేసులకు శిక్ష పడేలా చూడాలని తెలిపారు.

# ద్విచక్ర వాహనం దొంగతనానికి యత్నం చేసిన వ్యక్తికి దేహశుద్ధి

## - పోలీసులకు అప్పగించిన అస్పత్రి సిబ్బంది



గోదావరిఖని. అక్టోబర్ 28(ఆకాంక్ష) : గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పెషేంట్ కేర్ లో పని చేస్తున్న రాజేష్ అనే వ్యక్తికి సంబందించిన మొబైల్ ఫోన్ చోరికి పాల్పడిన వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన సంఘటన మరువక ముందే మరో ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఆసుపత్రి ప్రాంగణంలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు పహారా కాస్తుండగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని గమనించారు. ఆ వ్యక్తి ఆసుపత్రి సిబ్బంది వాహనాలు నిలిపిన ప్రదేశం వద్ద తిరుగుతూ, దిచక్ర వాహనాలపై కదలికలు చేస్తుండటాన్ని గుర్తించిన గార్డులు అప్రమత్తమయ్యారు.ఓ ద్విచక్ర వాహనాన్ని చోరీ చేస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని దేహశుద్ధి చేశారు. అయితే అంతకు ముందే ఆ వ్యక్తి ఒక దిచక్ర వాహనాన్ని తీసుకెళ్లి సమీపంలోని పెట్రోల్ బంకులో నిలిపి తిరిగి వచ్చి రెండో వాహనాన్ని కూడా దొంగిలించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో గార్డులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఈ చోరీకి పాల్పడిన వ్యక్తి జీఎం కాలనికి చెందిన రాసపల్లి మదన్ కుమార్ గా తెలుస్తుంది. వెంటనే సెక్యూరిటీ గార్డులు అతనిని అదుపులోకి తీసుకుని, ప్రశ్నించగా తడబడి సమాధానమిచ్చాడు. వెంటనే ఆసుపత్రి సిబ్బంది అక్కడికొచ్చి ఆ వ్యక్తికి 'దేహశుద్ధి' చేసి, పోలీసులకు సమాచారం అందజేశారు. తదనంతరం గోదావరిఖని 1 టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.అయితే అతను ఉదయం ఆసుపత్రిలో మొబైల్ ఫోన్ చోరీకి పాల్పడిన వ్యక్తి ఇద్దరు కలిసి వచ్చినట్టు, ఇద్దరు స్నేహితులు అయినట్లు తెలుస్తోంది.ఈ దొంగను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఆస్పత్రి సెక్యూరిటీ గార్డులు మల్లేష్, సాయి,రాజేంద్రప్రసాద్ లను పలువురు అభినందించారు.

# బయోసైన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం






మెదక్, అక్టోబర్ 28 (ఆకాంక్ష): తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం, మెదక్ జిల్లా ఆధ్వర్యంలో 2025 సంవత్సరంలో ప్రమోషన్ పొందిన బయోసైన్స్ విభాగానికి చెందిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. మెదక్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెచ్‌ఎమ్, అలాగే ఎస్జీటీ నుండి బయోసైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, అలాగే జీవశాస్త్ర విభాగం నుంచి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన వారిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి శ్రీ రాధాకిషన్ మాట్లాడుతూ. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఉపాధ్యాయులు తమ బోధనలో డిజిటల్ పద్ధతులు, సాంకేతిక సదుపాయాలను వినియోగించి విద్యార్థుల శిక్షణా నాణ్యతను మరింత మెరుగుపరచాలని సూచించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బయోసైన్స్ ఫోరమ్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రసన్న కుమార్ మాట్లాడుతూ౹ "పదో తరగతి సైన్స్ పరీక్షను ఫిజికల్ సైన్స్, బయోసైన్స్‌గా వేర్వేరుగా పరిగణించి, విద్యార్థులు ఏ విభాగంలో ఫెయిల్ అయితే ఆ సబ్జెక్టులో మాత్రమే తిరిగి పరీక్ష రాసే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టాలని" కోరారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా %కామీా% సుదర్శన మూర్తి, సైన్స్ ఆఫీసర్ రాజిరెడ్డి, %కూూా% నవీన్ కుమార్, ఫోరమ్ కోశాధికారి రమణ కుమార్, జిల్లా బాధ్యులు అరుణ, చంద్రశేఖర్, నాగరాజు, నశిరుద్దీన్, ప్రశాంతి, ఇందిర, సృజన, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల నుండి మహేందర్ రెడ్డి, రేఖ, గోపాలరెడ్డి, రాజారత్నం, అరుణకుమారి, మోహన్ తదితరులు హాజరై సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కొనుగోలు కేంద్రాల ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

## - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్..

రాజన్న సిరిసిల్ల,అక్టోబర్ 28(ఆకాంక్ష) : ఖరీఫ్ సీజన్ కొనుగోలు కేంద్రాలకు ట్యాగ్ చేసిన రైస్, జిన్నింగ్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తీసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. మిల్లర్లు అవసరమైన హమాలీలను ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని, హమాలీల కొరత లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు రెండు రోజుల్లోగా సమర్పించాలని, అలాగే 2024%-%25 ఖరీఫ్, యాసంగి సీజన్‌లకు సంబంధించిన సీఎంఆర్‌ను గడువులోగా అందించాలని ఆదేశించారు. మిల్లుల వద్ద ఉన్న గన్ని సంచులను వెంటనే ఆయా కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు.గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలను విస్మరించిన మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. "మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పౌరసరఫరాల శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తాం" అని తెలిపారు.జిన్నింగ్ మిల్లుల్లో వసతులు కల్పించాలి జిల్లాలోని ఐదు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి రైతులకు తగిన వసతులు కల్పించాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మద్దతు ధర, కపాస్ కిసాన్ యాప్‌లో స్లాట్ బుకింగ్ విధానంపై రైతులకు అవగాహన కల్పించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. తూనికలు, కొలతలు శాఖ ఆమోదించిన కాంటాలతోనే నిర్వహించాలని, అగ్నిమాపక శాఖ అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు.సీసీఐ అధికారులు సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటివరకు 29 వేల మంది రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కోసం రెండు కేంద్రాలను ఏర్పాటు చేశామని, రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ సూచించారు.సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఎస్ఓ చంద్రప్రకాశ్, డీఏఓ అఫ్జల్ బేగం, డీసీఓ రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, మార్క్‌ఫెడ్ అధికారి హబీబ్, సీసీఐ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో సబ్ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ఓదెల.అక్టోబర్ 28(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో సబ్ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఓదెల డెవలప్మెంట్ ఫోరమ్ అధ్యక్షుడు కలవేని శ్రీనివాస్ కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి ట్విట్టర్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఓదెల మండల కేంద్రానికి సుమారు పన్నెండు వేల మంది జనాభా ఉండి, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పోస్టల్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు. సబ్ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటుతో గ్రామీణ ప్రజలకు పోస్టల్, బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత శాఖాధికారులు స్పందించి, ఓదెలలో సబ్ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు కలవేని శ్రీనివాస్ తెలిపారు.ఓదెల ప్రజలకు ఇది ఒక శుభవార్తగా భావిస్తూ, మండల ప్రజలు త్వరితగతిన సబ్ హెడ్ పోస్టాఫీస్ ఏర్పాటును కోరుతున్నారు.




# నేడు బెల్లంపల్లి పట్టణంలో మెగా రక్తదాన శిబిరం

## - పోలీస్ అమర వీరుల వారోత్సవాలలో భాగంగా కార్యక్రమం

బెల్లంపల్లి, అక్టోబర్ 28 (ఆకాంక్ష): పోలీస్ అమర వీరుల వారోత్సవాల సందర్భంగా వారి ఆత్మబలిదానాలను స్మరించుకుంటూ బుధవారం బెల్లంపల్లి పట్టణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు తెలిపారు. బెల్లంపల్లి సబ్ డివిజన్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ రక్తదాన శిబిరం పద్మశాలి భవనంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రజలు, యువత, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని సిఐ శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. పోలీస్ అమరవీరులు ప్రాణత్యాగం చేసి సమాజ శాంతి భద్రతల కోసం చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ రక్తదానంతో తమ భాగస్వామ్యాన్ని తెలియజేయాలని ఆయన సూచించారు.

# మూలవాగు ఇసుక తరలింపుతో మల్లారం రైతుల భగ్గుమన్న ఆగ్రహం

## - భూగర్భ జలాల రక్షణకై నిరసన
## - ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

వేములవాడ. అక్టోబర్28(ఆకాంక్ష) : వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో ఇసుక రవాణాపై ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గ్రామ పరిధిలోని మూలవాగు నుండి తహసీల్దార్ అనుమతితో ఇసుకను తరలించడంపై స్థానిక రైతులు, గ్రామస్తులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం నాడు పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లు వాగు వద్దకు చేరుకోవడంతో గ్రామస్తులు ఒక్కటై ట్రాక్టర్లను అడ్డుకున్నారు. ఇసుక రవాణా కారణంగా గ్రామంలోని భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, భవిష్యత్తులో బావులు, నల్లల ద్వారా వచ్చే నీటి సరఫరా నిలిచిపోతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. "మూలవాగు నుండి ఇసుక తవ్వకం కొనసాగితే సాగునీటికి తీవ్ర ప్రభావం పడుతుంది. గ్రామ భవిష్యత్తు దెబ్బతింటుంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు కలసి ఇసుక తరలింపునకు వచ్చిన ట్రాక్టర్లను నిలిపి, భూగర్భ జలాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వాగు ప్రాంతంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అధికారులు అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించినట్లు సమాచారం.

# కురిక్యాల పాఠశాలలో విద్యార్థినులపై వేధింపుల ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందన

కరీంనగర్. అక్టోబర్ 28 (ఆకాంక్ష): కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినులపై జరిగిన లైంగిక వేధింపుల ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ, ఈ ఘటనపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ప్రధాన నిందితుడు అటెండర్ యాకూబ్ బాషాపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడమైందని చెప్పారు. ఈ వ్యవహారంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయుడు, సిబ్బందిపై కూడా అవసరమైతే పోక్సో కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రాథమిక విచారణ ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆందోళనలో ఉన్న తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, వంగరలో గురుకుల విద్యార్థి ఆత్మహత్య ఘటనపై స్పందించిన బండి సంజయ్, విద్యార్థి మరణం దారుణమని అన్నారు. బీఆర్ఎస్ పాలన తరహాలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాలు, హాస్టళ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. ఇక తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యలు చేపట్టాయని చెప్పారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# రాజకీయాల కంటే పిల్లల భవిష్యత్ ముఖ్యం - విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి

## - వంగర ఘటనలో తల్లిదండ్రుల మనోభావాలు
## - సోషల్ మీడియా వదంతులతో పిల్లలు భయపడుతున్నారు
## - పిల్లల ప్రాణాలతో రాజకీయాలు ఆడొద్దు



హన్మకొండ/భీమదేవరపల్లి, అక్టోబర్ 28 (ఆకాంక్ష న్యూస్): వంగర గ్రామంలోని పి.వి. రంగారావు రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో గత శుక్రవారం పదో తరగతి విద్యార్థిని శ్రీ వర్షిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన అందరినీ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ సంఘటనపై గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు బాధ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన శ్రీరామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, "వర్షిత మరణం తీరని లోటు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకూడదు. దాని వెనుక ఉన్న కారణాలను ప్రభుత్వం పూర్తిగా విచారణ చేసి, తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. అయితే, ఈ విషాద ఘటనను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సరికాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సోషల్ మీడియాలో వస్తున్న రాజకీయ వ్యాఖ్యలను చూసి భయపడుతున్నారు. పిల్లల మనసుకు భయం, ఒత్తిడి కలగకుండా రాజకీయాలు చేయకుండా ఉండాలి" అని సూచించారు. అలాగే, స్కూల్‌లో విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని రాత్రి వేళల్లో ఎక్కువమంది సిబ్బంది హాస్టల్‌లోనే ఉండేలా, వారి కోసం క్వార్టర్స్ కల్పించేలా స్కూల్ యాజమాన్యానికి సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వర్షిత తండ్రి కూడా స్కూల్‌కు వచ్చి తమ కుమార్తె గదిని, జ్ఞాపకాలను చూసి కన్నీరు మున్నీరయ్యారు. గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామోజు శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, ఆవుల రాజయ్య, షేక్ అలీ, లింగన్న, శ్రీరామోజు ముండయ్య, వల్లాల రమేష్, రఘు నాయకుల ప్రదీప్ రెడ్డి, గజ్జల సంజీవ్, పొన్నాల తిరుపతిరెడ్డి, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు


## - హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహా శబరీష్.
## - ఫిర్యాదుల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ప్రారంభం



హన్మకొండ టౌన్, అక్టోబర్ 28(ఆకాంక్ష న్యూస్) : వరి ధాన్యం కొనుగోల్ల లో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పై ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# త్రికుటేశ్వర ఆలయ మహోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

## - భక్తులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలి
## - నవంబర్ 5 నుండి మహోత్సవాలు



భీమదేవరపల్లి, అక్టోబర్ 28 (ఆకాంక్ష న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలోని పురాతన కాకతీయుల కాలం నాటి కట్టడం శ్రీ త్రికుటేశ్వర ఆలయంలో నవంబర్ 5, 6, 7 తేదీలలో ఘనంగా మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట, శ్రీ విష్ణుమూర్తి, నవగ్రహ విగ్రహాలు, సుబ్రహ్మణ్యస్వామి విగ్రహాలు ప్రతిష్టా కార్యక్రమాలు వైభవంగా జరగనున్నాయి. మహోత్సవాల పోస్టర్‌ను మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "ముత్తారం త్రికుటేశ్వర ఆలయం చారిత్రాత్మక క్షేత్రం. ధ్వజస్తంభ ప్రతిష్టతో ఆలయానికి మరింత ఆధ్యాత్మిక శోభ చేకూరనుంది. మూడు రోజులపాటు జరిగే ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవతానుగ్రహం పొందాలని కోరుతున్నాము" అన్నారు. ఈ సందర్భంగా ప్రతీ రోజూ ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు, హోమాలు, సప్తాహ పరాయణాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక యువకులు, గ్రామస్తులు కూడా మహోత్సవాల ఏర్పాట్లలో భాగస్వామ్యమవుతున్నారు.

# బెల్లంపల్లి పట్టణంలో కుక్కల ఆతంకం...

## - మహిళకు తీవ్ర గాయాలు



బెల్లంపల్లి. అక్టోబర్ 28 (ఆకాంక్ష) : బెల్లంపల్లి పట్టణంలో వీధి కుక్కల దాడులతో బస్తీ వాసులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని 31వ వార్డులో పాలు విక్రయిస్తున్న మహిళలపై కుక్కల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో ఒక మహిళ తీవ్రంగా గాయపడి రక్తస్రావం చెందినట్లు సమాచారం. ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం సమయంలో కుక్కల గుంపులు బస్తీ వీధుల్లో సంచరిస్తుండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని నివాసితులు తెలిపారు. చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో కుక్కల ఆతంకాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను బస్తీవాసులు డిమాండ్ చేశారు.

# మంథని మండలంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మంథని రూరల్. అక్టోబర్ 28(ఆకాంక్ష) : ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మండల రాజమల్లు ఇటీవల మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడుతూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. కుటుంబానికి అన్ని విధాలుగా తోడ్పాటునిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తాండ్ర మల్లేష్, లక్కం ప్రభాకర్, మండల రవీందర్, మూగ రవీందర్, తోడేటి శశికుమార్, దామ మదన్, నాంసాని సదయ్య, ఆకోజ్ అశోక్, బందెల మల్లయ్య, చొప్పరి రాజాలు, చొప్పరి రోషాలు, మారుపాక మధుకర్, బొజ్జ మహేష్, తుమ్మల శ్రీనివాస్, దొంగల కుమార్ మరియు యూత్ నాయకులు సాదా స్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# సింగూర్ ప్రాజెక్టు గేట్లు ఎప్పుడైనా తెరవొచ్చు...

## - అధికారులు హెచ్చరిక మంజీరా పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


సంగారెడ్డి, అక్టోబర్ 28 (ఆకాంక్ష): సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్టులో నీటి ప్రవాహం పెరిగినట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులోకి సుమారు 5,000 క్యూసెక్కుల వరదనీరు వస్తోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏ సమయంలోనైనా ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు వరద నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపరులు, చేపల వేటకు వెళ్లే వారు నది లోపలికి వెళ్లకూడదని అధికారులు హెచ్చరించారు. వరద పరిస్థితులు మారే అవకాశమున్నందున ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని నీటిపారుదల శాఖ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# భక్తులచే సామూహిక దీపోత్సవం



వరంగల్/భద్రకాళి దేవాలయం, అక్టోబర్ 28(ఆకాంక్ష న్యూస్): కార్తీక దీపోత్సవం సందర్భంగా ఈరోజు దేవాలయంలో భక్తులచే సామూహిక దీపోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు శ్రీ తలుపునూరి వీరన్న, శ్రీ గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీ బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం



## రోజులో ఎన్ని గంటలు ఏసీ ఆన్ లో ఉండాలో తెలుసా!.. ఎక్కువ సేపు రన్ చేస్తే ఏమవుతుంది?

ఒకప్పుడు ఎవరింట్లో అయినా ఏసీ ఉంటే అదేదో ఒక లగ్జరీ వస్తువులా ఫీల్ అవుతుండేవాళ్లు. అయితే ఇప్పుడు ఏసీ నిత్యావసర వస్తువుగా మారిపోయింది. ఏసీ లేకుంటే కష్టంరా బాబు అని సంపాదనతో తేడా లేకుండా అందరూ భావిస్తున్నారు. ఇక ఎండాకాలంలో అయితే మండిపోయే ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న వేసవిలో ఎయిర్ ఏసీ ఒక వరంలా అనిపిస్తుంది. బయట అగ్నిగుండంలా ఉన్నా, ఏసీ బటన్ నొక్కగానే స్వర్గంలోకి అడుగుపెట్టిన అనుభూతి కలుగుతుంది. అయితే ఏసీకి అలవాటు పడి చాలామంది పగలూ రాత్రీ తేడా లేకుండా గంటల తరబడి ఏసీలోనే గడిపేస్తుంటారు. అయితే కంటిన్యూగా ఏసీ రన్ చేయడం వల్ల మన ఆరోగ్యానికి, జేబుకు తెలియకుండానే పెద్ద చిల్లు పడుతుందని మీకు తెలుసా? ఏసీని అతిగా వాడటం వల్ల కలిగే నష్టాలు అనేకం. మరి ఏసీని ఎంతసేపు వాడాలి? ఎలా వాడాలి? నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ చూడండి.

అతి వాడకం..అనారోగ్యాలకు ఆహ్వానం ఆరోగ్య నిపుణుల ప్రకారం రోజుకు 6 నుండి 8 గంటలు ఏసీ వాడటం సురక్షితం. అంతకుమించి ఎక్కువసేపు ఏసీ రూమ్ లో ఉండటం వల్ల మన శరీరం తన సహజ ఉష్ణోగ్రతను నియంత్రించే శక్తిని కోల్పోతుంది. ఏసీ.. గదిలోని తేమను పూర్తిగా పీల్చేస్తుంది, దీనివల్ల గాలి పొడిగా మారుతుంది. ఈ పొడి గాలి మన చర్మాన్ని నిర్జీవంగా మార్చడమే కాకుండా కళ్ళు పొడిబారడం, ముక్కు, గొంతులో చికాకు, పొడి దగ్గు వంటి సమస్యలను సృష్టిస్తుంది. ముఖ్యంగా ఆస్తమా సైనస్ వంటి శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరం. జేబుకు చిల్లు, పర్యావరణానికి ముప్పు ఏసీని గంటల తరబడి రన్ చేయడం వల్ల కరెంట్ బిల్లు మోత మోగిపోతుంది. కరెంటు బిల్లు రూపంలో మన జేబుకు పెద్ద చిల్లు పెడుతుంది. అంతేకాకుండా అధిక విద్యుత్ ఉత్పత్తి కోసం శిలాజ ఇంధనాలను ఎక్కువగా వాడాల్సి వస్తుంది. దీనివల్ల కర్బన ఉద్గారాలు పెరిగి పర్యావరణానికి హాని కలుగుతుంది. అంటే మన సౌకర్యం కోసం పర్యావరణాన్ని పణంగా పెడుతున్నామన్నట్లే. ఇలా వాడితే రెట్టింపు ప్రయోజనాలు పట్టపగలు, అత్యంత వేడిగా ఉండే సమయంలో 6-8 గంటలు మాత్రమే ఏసీని ఉపయోగించండి. రాత్రిపూట నిద్రపోయే ముందు 2-3 గంటల పాటు టైమర్ సెట్ చేసుకోండి. గది చల్లబడిన తర్వాత ఏసీ దానంతట అదే ఆగిపోతుంది, కానీ చల్లదనం చాలాసేపు నిలిచి ఉంటుంది. ఏసీ ఆన్ లో ఉన్నప్పుడు గది తలుపులు, కిటికీలు సరిగ్గా మూసి ఉన్నాయో లేదో చూసుకోండి. దీనివల్ల చల్లదనం బయటకు పోకుండా విద్యుత్ ఆదా అవుతుంది. ఏసీ వాడేటప్పుడు చర్మానికి మంచి మాయిశ్చరైజర్ రాసుకోవడం మర్చిపోకూడదు.

## బరువు తగ్గాలన్నా ఆరోగ్యంగా ఉండాలన్నా బీట్ రూట్ చపాతీ బెస్ట్..ఎలా చేసుకోవాలంటే






**ఆరోగ్యానికి మేలు చేసే కూరగాయల్లో బీట్ రూట్ ఎప్పుడూ టాప్ ప్లేస్ లో ఉంటుంది. ఈ బీట్ రూట్ తో అనేక రకాల వంటకాలను తయారుచేసుకోవచ్చు. అయితే బీట్ రూట్ తో చపాతీ కూడా చేసుకోవచ్చని మీకు తెలుసా? రెగ్యులర్ గా తినే చపాతీలు బోర్ అనిపిస్తే ఓసారి ఈ బీట్ రూట్ చపాతీ ట్రై చేయండి. ఇది రుచిగా ఉండటమే కాకుండా పోషకాలతో నిండి ఉంటుంది, ముఖ్యంగా పిల్లలు, బీట్ రూట్ తినడానికి ఇష్టపడని వారికి ఇది ఒక గొప్ప మార్గం. బీట్ రూట్ చపాతీని మీ ఇంట్లోనే చాలా ఈజీగా ఎలా తయారుచేసుకోవచ్చో ఇక్కడ చూడండి.**

బీట్ రూట్ చపాతీ తయారీకి కావాల్సిన పదార్థాలు -బీట్ రూట్ -అల్లం -ఆయిల్ -గోధుమ పిండి -పచ్చిమిర్చి .

బీట్ రూట్ చపాతీ తయారీ విధానం -ముందుగా ఒక బీట్ రూట్ తీసుకొని దానిపైన తొక్క తీసేసి చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. -తర్వాత ఈ ముక్కలను మిక్సీ గిన్నెలో వేసి ఇందులోనే 4 చిన్న అల్లం ముక్కలు, 4 పచ్చిమిరపకాయ ముక్కలు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి.

-తర్వాత ఓ పెద్ద గిన్నె తీసుకొని అందులో 2 కప్పుల గోధుమ పిండి, కొద్దిగా ఉప్పు, 2 స్పూన్ల ఆయిల్,గ్రైండ్ చేసిన బీట్ రూట్ పేస్ట్ వేసి అన్నీ బాగా కలిసేలా కలుపుకోండి. నీళ్లు పోసుకోకూడదు. -మెత్తగా కలిపిన పిండిమీద మూతపెట్టి పావుగంట సేపు పక్కన పెట్టుకోండి. -తర్వాత పిండిని కొంచెం తీసుకొని దాని పొడి పిండిలో డిప్ చేసి తీసి దాన్ని చపాతీ కర్రతో రౌండ్ గా వత్తుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి వేడి చేశాక దానిమీద వత్తుకున్న చపాతీని వేసి రెండు వైపులా బాగా కాల్చుకోవాలి. చపాతీ మీద కొంచెం ఆయిల్ వేసి కూడా కాల్చుకోవచ్చు. అంతే బీట్ రూట్ చపాతీ రెడీ. ప్రయోజనాలు బీట్ రూట్ లో సహజ చక్కెరలు, నైట్రేట్లు ఉంటాయి..ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఎక్కువ శారీరక శ్రమ చేసే వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది. బీట్ రూట్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి.. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది తద్వారా అతిగా తినడాన్ని నివారిస్తుంది. ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి బెస్ట్ ఆప్షన్. ఇది కాలేయంలో పేరుకుపోయిన విష పదార్థాలను తొలగించి, కాలేయ పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రొమ్ము క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో బీట్ రూట్ సహాయపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

## మైదా వద్దు.. రాగి ముద్దు.. ఆరోగ్యకరమైన కజ్జికాయల రుచి చూశారా..ఎలా చేసుకోవాలంటే



కజ్జికాయలు మన తెలుగు రాష్ట్రాల్లో ఒక సాంప్రదాయక, ప్రియమైన తీపి వంటకం. సాధారణంగా మైదా పిండితో చేసే కజ్జికాయలు టేస్ట్ పరంగా అద్భుతంగా ఉన్నప్పటికీ వాటిలో పోషక విలువలు తక్కువగా ఉంటాయి. అయితే మైదాకు బదులుగా రాగి పిండిని ఉపయోగించి రాగి కజ్జికాయలు తయారు చేసుకోవచ్చు. రాగి పిండితో చేసే కజ్జికాయలు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉంటాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకునే వారికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. రాగి కజ్జికాయలు మీ ఇంట్లోనే ఎలా తయారు చేయాలో, వాటి ప్రయోజనాలు ఏంటో ఇక్కడ చూడండి.

రాగి కజ్జికాయలు తయారీకి కావాల్సిన పదార్థాలు -పల్లీలు -నువ్వులు -రాగిపిండి -జీడిపప్పు -నెయ్యి -బెల్లం -కొబ్బరి తురుము -శెనగపప్పు -గసగసాలు -ఉప్పు

రాగి కజ్జికాయలు తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో అరకప్పు నువ్వులు వేయించి పక్కనపెట్టుకోండి. -తర్వాత పాన్ లోనే అరకప్పు పల్లీలు వేసి నూనె లేకుండానే వేయించాలి. వేయించిన పల్లీలను పొట్టు తీసేసి పక్కనపెట్టుకొని చల్లారనివ్వాలి. -తర్వాత మిక్సీ గిన్నెలో వేయించిన నువ్వులు, వేయించిన పల్లీలు, అరకప్పు వేపుడు శెనగపప్పు వేసి కొంచెం బరకగా గ్రైండ్ చేసుకోవాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేసి ఇందులోనే 1 కప్పు పచ్చి కొబ్బరి తురుము,2 కప్పుల బెల్లం తురుము వేసి తక్కువ మంట మీద 5 నిమిషాలు ఉడికించుకోవాలి.

## మటన్ కంటే రుచిగా..మసాలా మీల్ మేకర్ కర్రీ..ఎలా చేసుకోవాలంటే



మీల్ మేకర్.. సోయా చంక్స్ లేదా సోయా వడియాలు అని పిలువబడే ఈ ఆహార పదార్థం ఇటు శాఖాహారులకు,అటు మాంసాహారులకు ఒక గొప్ప పోషకాహారం. మీల్ మేకర్ తో చేసే మసాలా కర్రీ ఒక రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకం. ఇది ప్రోటీన్, పీచు పదార్థం, అనేక ముఖ్యమైన ఖనిజాలు, విటమిన్ల గొప్ప మూలం. ఇది అన్నం, రోటీ లేదా చపాతీతో కలిపి తింటే చాలా బాగుంటుంది. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. మీ ఆహారంలో మీల్ మేకర్ ను భాగంగా చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. మటన్ ని మించిన టేస్ట్ ఉండే మీల్ మేకర్ కర్రీ తయారుచేయడానికి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు -మీల్ మేకర్: 1 కప్పు -ఉల్లిపాయలు: 2 -టమాటాలు: 2 -అల్లం వెల్లుల్లి పేస్ట్: 1 టేబుల్ స్పూన్ -పచ్చిమిర్చి: 2-3 -నూనె: 2-3 టేబుల్ స్పూన్లు -జీలకర్ర: 1 టీ స్పూన్ -ఆవాలు: 1/2 టీ స్పూన్ -పసుపు: 1/4 టీ స్పూన్ -కారం: 1-2 టీ స్పూన్లు -ధనియాల పొడి: 1 టీ స్పూన్ -జీలకర్ర పొడి: 1/2 టీ స్పూన్ -గరం మసాలా: 1/2 టీ స్పూన్ -కసూరి మేతి: 1/2 టీ స్పూన్ -కొత్తిమీర: గార్నిష్ కోసం -ఉప్పు: రుచికి తగినంత -నీరు: అవసరమైన మేరకు

తయారీ విధానం -ముందుగా ఒక గిన్నెలో వేడి నీరు పోసి మీల్ మేకర్ ను వేయండి. వాటిని సుమారు 10-15 నిమిషాలు నాననివ్వండి. మీల్ మేకర్ మెత్తగా అయ్యాక వాటిని చేతులతో పిండి అదనపు నీటిని తీసివేయండి. -తర్వాత ఒక మందపాటి అడుగు కలిగిన కడాయిలో నూనె వేసి వేడి చేయండి. నూనె వేడయ్యాక జీలకర్ర, ఆవాలు వేసి అవి చిటపటలాడిన తర్వాత పచ్చిమిర్చి వేసి కొద్దిగా వేయించండి. -ఇప్పుడు సన్నగా తరిగిన ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు బాగా వేయించండి. ఉల్లిపాయలు వేగిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి ఒక నిమిషం పాటు పచ్చి వాసన పోయే వరకు వేయించండి. -తర్వాత తరిగిన టమాటాలు లేదా టమాటా ప్యూరీ వేసి నూనె పైకి తేలే వరకు బాగా ఉడికించండి. ఇప్పుడు పసుపు, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి వేసి బాగా కలపండి. మసాలాలు బాగా వేగిన తర్వాత, నానబెట్టి పిండిన మీల్ మేకర్ చంక్స్‌ను వేసి మసాలా అంతా వాటికి పట్టేలా బాగా కలపండి. ఇప్పుడు మీకు కావలసినంత నీరు పోసి రుచికి తగినంత ఉప్పు వేసి కలపండి. కడాయిని మూత పెట్టి మీడియం మంట మీద 10-15 నిమిషాలు లేదా మీల్ మేకర్‌కు మసాలా బాగా పట్టే వరకు ఉడికించండి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండండి. కర్రీ ఉడికిన తర్వాత గరం మసాలా, నలిపిన కసూరి మేతి వేసి బాగా కలపండి. ఒక రెండు నిమిషాలు ఉడికించి స్టవ్ ఆఫ్ చేయండి. చివరగా తరిగిన కొత్తిమీరతో గార్నిష్ చేసి వేడి వేడిగా అన్నం, రోటీ లేదా చపాతీతో తింటే కేక అంతే.

# సినిమా న్యూస్



# శ్రీలీలలో మార్పు.. ఇష్టం లేకపోయినా సరే అలా..!



స్టార్ హీరోయిన్ శ్రీలీల నెక్స్ట్ మాస్ జాతరతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ధమాకా తర్వాత రవితేజ తో కలిసి శ్రీలీల చేసిన సినిమా ఇది. అందుకే ఈ సినిమా మీద చాలా హైప్ ఉంది. ఐతే మాస్ జాతరలో తనది ఒక ప్రత్యేకమైన పాత్ర అంటుంది అమ్మడు. మాస్ పాత్రలు చేయాలని ఉంటుంది కానీ తనకు అలాంటి రోల్స్ రావట్లేదని చెబుతుంది శ్రీలీల. ఇక ఈమధ్య తన లుక్ లో మార్పుల వెనక సీక్రెట్ బయట పెట్టింది శ్రీలీల. వరుస స్టార్ సినిమాలతో బిజీ అయిన శ్రీలీల సరైన డైట్ పాటించక కాస్త బొద్దుగా మారింది. అంతేకాదు ఆమెకు అమ్మమ్మ వాళ్లు చేసే అరిసెలు అంటే చాలా ఇష్టమట. ఒంగోలు నుంచి అరిసెలు వస్తే మొత్తం ప్యాకెట్ తినేదాకా లేచేది కాదట శ్రీలీల. ఐతే ఇప్పుడు అలా తినడం మానేసి తన లుక్ మీద చాలా ఫోకస్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది శ్రీలీల. అందుకే ఈమధ్య అమ్మడు పూర్తిగా స్లిమ్ లుక్ అయ్యింది. ఫుడ్ విషయంలో కండీషన్స్ అప్లై చేసుకుం టున్నా.. ఒక డాక్టర్ గా ఎలాంటి ఫుడ్ తీసుకుంటే బెటర్ అని తెలుసు కాబట్టి అలాంటి ఫుడ్ తోనే మెయింటైన్ చేస్తున్నా అంటుంది శ్రీలీల. తనను చూడటానికి థియేటర్ కి వచ్చే ఆడియన్స్ కి బాగా కనిపించాలి కదా అంటూ తనలో ఈ మార్పు వెనక రీజన్ చెప్పింది శ్రీలీల. రవితేజ మాస్ జాతరలో శ్రీలీల నిజంగానే ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేలా ఉంది. తెలుగులోనే కాదు బాలీవుడ్ లో శ్రీలీల తెరంగేట్రం చేసింది. కార్తీక్ ఆర్యన్ తో ఆమె చేస్తున్న సినిమా ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు అభినయానికి ప్రాధాన్యత.. తెలుగులో టాప్ స్టార్స్ తో నటిస్తున్న శ్రీలీల తనకు పోటీగా వస్తున్న భామలకు టఫ్ ఫైట్ ఇచ్చేందుకు ఇక మీదట గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు అభినయానికి ప్రాధాన్యత ఉన్న రోల్స్ కూడా చేయాలని ఫిక్స్ అయ్యింది. ఐతే శ్రీలీల అనగానే ఆడియన్స్ అందరికీ ఆమె డాన్స్ మాత్రమే గుర్తొచ్చేలా చేసిన ఈ అమ్మడు లేటెస్ట్ స్లిం లుక్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది. సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన హీరోయిన్స్ చాలా తక్కువ ఉన్నారు. ఐతే శ్రీలీల మాత్రం తనకంటూ ఒక సెపరేట్ మార్క్ ఉండేలా చూస్తుంది. కార్తీక్ ఆర్యన్ తో తొలి సినిమా సైన్ చేసిన అమ్మడు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. శ్రీలీల అటు తమిళ్ లో కూడా పరాశక్తి సినిమాలో ఛాన్స్ అందుకుంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమాలో రవి మోహన్, అథర్వ మురళి కూడా నటించారు.

# క్యూట్ లుక్స్ తో ఆకట్టుకుంటున్న రష్మిక!




రష్మిక మందన్న.. నేషనల్ క్రష్ గా గుర్తింపు తెచ్చుకున్న ఈమె ఇటీవల ది గర్ల్ ఫ్రెండ్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్లో నిర్మాత చేత రష్మిక కాదు పాన్ ఇండియా క్రష్మిక అని పిలిపించుకొని అందరిని ఆశ్చర్యపరిచింది. తన అందం తోనే కాదు అద్భుతమైన పర్ఫామెన్స్ తో కూడా అందరిని మెప్పించింది రష్మిక. పాత్ర ఏదైనా సరే డీ గ్లామరన్ పాత్ర మొదలుకొని మహారాణి పాత్ర వరకు ఇలా ఏ పాత్రలోనైనా పరకాయ ప్రవేశం చేసి నటించడంలో ఈమె తర్వాతే ఎవరైనా.. అలా తన అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకుంటున్న ఈమె .. ఇటు సోషల్ మీడియాలో కూడా అలరిస్తూ అభిమానులకు చేరువవుతోంది. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది రష్మిక. అందులో థామా మూవీకి సంబంధించిన బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ ధరించి కళ్ళకు మస్కారా వేసుకుంటున్నట్లు సెల్ఫీ ఫోటోలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మరొక ఫోటోలో ది గర్ల్ ఫ్రెండ్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా చుడిదార్ లో దర్శనమిచ్చి కళ్లద్దాలు పెట్టుకొని మరీ కనిపించింది ఇంకొక ఫోటోలో కొంటెగా ఫోటోలకు ఫోజులిచ్చింది. ఇలా వరుసగా ఈమె షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. రష్మిక అందానికి అభిమానులు సైతం ఫిదా అవుతున్నారు. రష్మిక విషయానికి వస్తే.. ఛలో సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈమె ఆ తర్వాత పలు చిత్రాలలో నటించి భారీ పాపులర్ కి సొంతం చేసుకుంది..అతి తక్కువ సమయంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సరిలేరు నీకెవ్వరు సినిమాలో అవకాశానందుకొని భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న ఈమె ఆచితూచి అడుగులు వేస్తూ పలు సక్సెస్ లను అందుకుంటోంది. ఇక గత మూడు నాలుగు సంవత్సరాలుగా పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా, కుబేర, థామా అంటూ వరుస సినిమాలతో భారీ బ్లాక్ బస్టర్ విజయాలను తన ఖాతాలో వేసుకుంది ఈ ముద్దుగుమ్మ మధ్యలో సల్మాన్ ఖాన్ తో సికందర్ అనే సినిమా చేసింది కానీ ఈ సినిమా డిజాస్టర్ అయినా.. దీని ప్రభావం పెద్దగా రష్మిక కెరియర్ పై పడలేదు అని చెప్పవచ్చు.

# కృష్ణవంశీతో రిలేషన్షిప్ గురించి రమ్యకృష్ణ..



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న రమ్యకృష్ణ.. సినిమాల ద్వారా ఎంత క్రేజ్ దక్కించుకుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. హీరోయిన్ గా.. విలన్ గా.. రాజమాతగా ఇలా పాత్ర ఏదైనా సరే పరకాయ ప్రవేశం చేయడంలో ఆమె తర్వాతే ఎవరైనా.. అందుకే ఎంతటి బరువైన పాత్రలను కూడా అవలీలగా మోస్తూ అందరి చేత శభాష్ అనిపించుకుంటుంది. ఇదిలా ఉండగా తాజాగా తన తోటి నటుడు, ప్రముఖ హీరో జగపతిబాబు హోస్టుగా వ్యవహరిస్తున్న జయమ్ము నిశ్చయమ్మురా కార్యక్రమానికి గెస్ట్ గా విచ్చేసింది రమ్యకృష్ణ. ఇందులో తన భర్త, ప్రముఖ డైరెక్టర్ కృష్ణ వంశీతో రిలేషన్షిప్ గురించి స్పందించింది. మరి రమ్యకృష్ణ తన భర్త గురించి ఏం చెప్పింది అనే విషయం ఇప్పుడు చూద్దాం.రమ్యకృష్ణ మాట్లాడుతూ..” బంధం అన్న తర్వాత గొడవలు సహజం.. కానీ ఒకరినొకరు అర్థం చేసుకుంటే ఎలాంటి గొడవైనా సరే ఇట్టే క్షణాల్లో మాయమవుతుంది. మేము కూడా చాలాసార్లు గొడవపడ్డాము. కానీ ఒకరినొకరు అర్థం చేసుకొని మంచి స్నేహితులుగా, భార్యాభర్తలుగా కొనసాగడం నేర్చుకున్నాము. మా ఇద్దరికీ బలమైన అభిప్రాయాలు ఉన్నాయి. మమ్మల్ని మా బంధమే కలిపి ఉంచింది. వివాహం అనేది పరిపూర్ణమైన ప్రేమ గురించి కాదు.. సహనం, కలిసి పెరగడం గురించి..ఈ విషయాలు తెలుసుకుంటే ఏ వైవాహిక జీవితంలో కూడా తారతమ్యాలు ఏర్పడవు. నిజానికి ఒక బంధం ఏర్పడింది అంటే ఆ బంధంలో గొడవలు సహజంగా ఉంటాయి. దీనిని భూతద్దంలో పెట్టి చూడాల్సిన అవసరం లేదు” అంటూ తన రిలేషన్షిప్ గురించి చెప్పుకొచ్చింది మొత్తానికైతే ఇద్దరు ఒక అండర్ స్టాండింగ్ తోనే తమ జీవితాన్ని కొనసాగిస్తున్నాం అంటూ రమ్యకృష్ణ తెలిపింది. రమ్యకృష్ణ - కృష్ణవంశీల పెళ్లి విషయానికొస్తే.. వీరిద్దరూ ప్రేమ వివాహం చేసుకున్నారు. 1998లో నాగార్జున హీరోగా వచ్చిన చంద్రలేఖ సినిమా ద్వారానే వీరి పరిచయం ఏర్పడింది. ఈ చిత్రానికి కృష్ణవంశీ దర్శకత్వం వహించగా.. ఇందులో రమ్యకృష్ణ హీరోయిన్గా నటించింది. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరి మధ్య ప్రేమ చిగురించి.. 2003 జూన్ 12న వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఒక కుమారుడు కూడా ఉన్నారు.

# నార్త్ - సౌత్ మధ్య తేడా ఇదే..



ప్రముఖ నటి ప్రియమణి తెలుగు, తమిళ్ చిత్రాలలో నటిస్తూ భారీ పాపులారిటీ అందుకుంది. ఇకపోతే ఈ మధ్యకాలంలో ఎక్కువగా నార్త్ ఇండస్ట్రీని ప్రియమణి టార్గెట్ చేస్తోందేమో అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. నిజానికి ఇప్పటికే ఎన్నో ఇంటర్వ్యూలలో పాల్గొన్న ప్రియమణి అప్పుడప్పుడు నార్త్ ఇండస్ట్రీని ఉద్దేశిస్తూ చేసే కామెంట్లు అలాగే అనిపిస్తున్నాయని సదరు నెటిజన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. అలాంటి ఈమె ఇప్పుడు మరొకసారి నార్త్ ఇండస్ట్రీపై అలాగే నార్త్ సెలెబ్రిటీలపై చేసిన కామెంట్లు వైరల్ గా మారుతున్నాయి. మరి ఈసారి దేనిని ఉద్దేశించిందో కామెంట్స్ చేసిందో ఇప్పుడు చూద్దాం.విషయంలోకి వెళ్తే.. గత కొన్ని నెలలుగా సినీ ఇండస్ట్రీలో పారితోషకం విషయంలోనే కాదు పని గంటల విషయంలో కూడా వ్యత్యాసం చూపిస్తున్నారు అంటూ తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు నటి ప్రియమణి కూడా ఇదే విషయంపై మాట్లాడింది. ముఖ్యంగా సౌత్ కి నార్త్ కి తేడా అదే అంటూ కామెంట్లు చేసిన ఈమె.. అసలు ఇలా ఎందుకు అంది అనే విషయంపై కూడా క్లారిటీ ఇచ్చింది. ప్రియమణి మాట్లాడుతూ..” ఏ రోజు కూడా నేను డబ్బుకు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎక్కడైనా సరే మన స్టార్డంను బట్టి పారితోషకం ఇస్తారు. అందుకే దానిని దృష్టిలో పెట్టుకొని నేను కూడా దర్శక నిర్మాతలను పారితోషకం అడుగుతాను. ఒక్కొక్కసారి నాతోపాటు నటించిన వారి కంటే కూడా నేను తక్కువ రెమ్యూనరేషన్ తీసుకున్న రోజులు ఉన్నాయి. అందుకు నేనేమి బాధపడడం లేదు. ఒకవేళ నేను చేసే పాత్రను బట్టి, నిడివిని బట్టి అవసరం అనిపిస్తే నేనే డిమాండ్ చేస్తాను. అనవసరంగా రెమ్యూనరేషన్ పెంచమని ఇప్పటివరకు ఎవరిని బలవంత పెట్టలేదు” అంటూ రెమ్యూనరేషన్ పై స్పందించింది. అలాగే పని గంటల పై మాట్లాడుతూ..”రెండు ప్రాంతాలలో చిత్రీకరణ టైమింగ్ చాలా భిన్నంగా ఉంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com